# స్వప్నలోకం

రచన :
"విశ్వశ్రీ"

ఒక వెన్నెల రాత్రి!

నిండుపౌర్ణమి. చందమామ చల్లని తెల్లని వెన్నెల ప్రపంచమంతటా హాయిగా మెల్లగా కురిపిస్తూ తనని మెచ్చుకునే వారి మెచ్చుకోలు అందుకుంటూ నీలాకాశంపై నెమ్మదిగా సాగుతున్నాడు. మినుకు మినుకుమనే కోటానుకోట్ల తారలు చుక్కనైన, రేరాజుని చేరి ప్రక్కనే వుండటానికి ముచ్చటపడుతూ వాటిలో అవి ఎవరు ముందా అన్నట్లు ఒకరి వంక ఒకరు చూసుకుంటున్నారు. జాబిల్లి జాప్యం చేయక తన ప్రేమనుపొందిన రోహిణిని, చేయెత్తిపిలచి సరసనకూర్చుండజేసి సరసం మొదలెట్టాడు. అందాల తార రోహిణి, ఆ భాగ్యాని నోచుకోవట మిగిలిన తారల మొహాలపై అసూయా రేఖలు గోచరించాయి. అందాల జంటన సరసాలను ఇతరులు చూడకూడదన్నట్లుగా మేఘాలు చిన్నవన్నీ పెద్దగా మారి, రేరాజును ముస్తూ మిగతాపని వెనుక మేఘాలకు వప్పజెప్పి ముందుకి సాగిపోతున్నాయి.

డాబాలపై వాలు కుర్చీలో పడుకున్న నేను వీటి చర్యలు కనిపెడుతూ నేవున్నాను. వెన్నెల వెండిలా కురుస్తోంది. చల్లటి గాలి తెరలు శరీరాన్నీ ముద్దిడుతూ హాయిచే కూరుస్తున్నాయి. ప్రక్కనే జంటకొబ్బరిచెట్లు గాలికి ఆకులు గలగలలాడిస్తూ ఒకదానితో నొకటి తాకుతూ ఉన్నాయి. ఆకులమధ్య దాకున్న పక్షులేవో వింతగా అరుస్తూ ఉన్నాయి. అప్పుడే సాగుతున్న రైలు బండికూత వినిపించాయి. నీలాకాశంలో అప్పుడప్పుడు ఎదో పక్షులు ఎగురుతూ సాగుతూనే వున్నాయి. ఆకాశం వైపే దృష్టిసారించి చూస్తూన్న నాకు ఒక మేఘం. చిత్రంగా సాగుతూ నాకు ఎదురుగా నిలచిపోయింది. ఆశ్చర్యంగా దానిపై దృష్టింవుంచాను.

మేఘం మెల్లగా విచ్చుకుని తునకలు ఎటోసాగిపోయాయి. అక్కడి దృశ్యం, వింతగొలిపింది. అదొక విమానం. దానికి యిరుప్రక్కలా పక్షి రెక్కలువంటి రెక్కలున్నాయి. అందులోఒక చిన్న మేఘమాలికవుంది. అది మెల్లగా అందుండి తెలువెడి, నావేపుగా క్రిందకు దిగసాగింది. అలా కొంతదూరం వచ్చాక మెల్లగా అది రూపం చెందసాగింది. నేను విభ్రాంతిచెందుతూ అలానే చూస్తూ యున్నాను. చివరకి అదొక స్త్రీ రూపం దాల్చింది. ఎవరది? ఆ! నాకు పరిచయమున్న స్వరూపమే అది. ఎవరబ్బా? ఆ! నువ్వా సుజాతా! అన్నా అప్రయత్నంగా.

సుజాత నా ప్రేమసుందరి. హృదయరాణి. కళావాణి మృధుమధుర సుకోమలి. ఆమె కంఠం మృదుమధుమధుర మంజుల మనోహరం. చక్కని స్వరూపం. తెల్లని శరీరచ్ఛాయ. నల్లని కేశాలు. పిరుదలవరకూ వేలాడుతూ గాలికి ప్రక్కలకెగురుతున్నాయి. నల్లని ముంగురులు పాల నురుగులాంటి ఫాలభాగంపై వింత నాట్యాన్ని చేస్తున్నాయి. విలువంపుల్లాంటి దప్పమైనకను బొమ్మలు. విశాలనయనాలు, మిలమిలలాడే నల్లని కనుపాపలు. తీరైన నాశిక. సంపంగిపువ్వు జ్ఞప్తికి వస్తుంది. గులాభిరింగునిగ్గు తేరినబుగ్గలపై సిగ్గు ఎప్పుడూ నాట్యమాడుతూనే వుంటుంది. ఎర్రని పల్చటి పెదవులు. ముత్యాలాంటి పలువరుస మిలమిలాడుతూన్నాయి. సన్నటి గడ్డం క్రింద అందంగా చిన్నసొట్ట. శ్వేతవస్త్రంధరించియుంది. ఆమె శరీరంపై ఆ వస్త్రం వున్నదంటే నమ్మలేం. తామరచూడుల్లాంటి హస్తాలు. నల్లని జాకెట్టు. సన్నని చేతి వ్రేళ్ళు. దివినుండి భువికి దిగుతూంది. మధ్య చిన్న చిన్న మేఘాలు ఆమె శరీరాన్ని తాకి ఆనందం అనుభవిస్తూ మరి సాగుతున్నాయి. గాలికి సుజాతపయ్యెద ఎగురుతుంది.

సుజాత నా కవితాసుందరి. ఆమెపై నాకు ఎనలేని గాఢ ప్రేమ. నా రచనల్లో ఆమె స్వరూపమే, వర్ణనే స్వభావమె గోచరిస్తూంటాయి. ఆ అందాల సుందరి గాఢానురాగబంధాలు వేసింది ఆమెని చూస్తున్నంతసేపూ శరీరాన్ని ముగ్ధున్నాయి, ఆమె అలిలికనుపాపలతో చిల్లరగా ఆడుకోవటంమంటే నాకెంతో సరదా. ఇరువరం ఒకొర్నొకరు చూసుకుంటూ ఎన్ని యుగాలయినా వుండిపోగలం.

సుజాతభువికి దిగుతూనే 'ప్రియా' అంది.

ఆమె కంఠంలోనుండి అమృతమే ప్రవహించింది. కోటి కోయిలలు కుహూ! అన్నట్లుగా వినిపించింది.

ప్రేయసీ! అంటూ కుర్చీలో నుండి రెండు చేతులా జాస్తూ లేచి నిలుచున్నాను. ఆమె వెచ్చటి కౌగిలియందు వాలిపోదామని శరీరం తహతహలాడుతూవుంది. మనస్సు ఆత్రుత అణచుకోలేకపోతుంది. నాకెలా శక్తివచ్చిందో ఆశ్చర్యంగా వుంది. నేను ఆమెదానే మెల్లగా పైకి లేచాను. డాబాపై ఎగురుతున్నాను. చూట్టూ నిశ్శబ్దం. ప్రశాంత రాత్రి. కోరికలీడెరే శుభసమయం పెద్దగా

కనుపించేవన్నీ చిన్నవిగా అయిపోసాగాయి. నేను ఎదురుగానే ఆమెకు కొద్ది దూరంలో నిలిచాను. సుజాత ఒక్క పరుగులో నన్ను జేరి 'అమర్' అంటూ బలంగా కౌగిలించుకుంది. ఆ వెచ్చటి కౌగిలిలో అమరసుఖాల రుచి చూసాము, అలా యిహలోకాన్ని మరచి తనువులు ఏకం చేశాము.

సుజా! అంటూ ముంగురులు సరిదిద్ది పాల భాగంపై ఆప్యాయాదరణతో ముద్దిడుకున్నాను.

'అమర్'! అంటూ ప్రియంగా పిలుస్తూ లతవలె పెనవేసుకుపోయి కౌగిలి సుఖాన్ని గాఢంగా అనుభవిస్తూ పరవశించిపోతుంది. అదరాలు అందంగా అదురుతున్నాయి. కళ్ళు అరమోడ్పులై సుందరంగా వున్నాయి, బుగ్గలు కెంపురంగు దాల్చాయి. ఆమె శరీరం కంపిస్తూంది. ఆమె హస్తాలు బలంగా బంధించాయి.

సుజా! ఈ సుఖం యిలాగే వుండిపోగలని భగవంతుని ధ్యానిద్దాం! నీవు నారాణివి అంటూ బుగ్గలు మృదువుగా ముద్దిడుకున్నాను.

మెలుకువ వచ్చింది. కళ్లు తెరచి చూసాను. కిటికీలోనుండి వెన్నెల బెడ్‌పై పడుతూంది. చల్లగా, గాలి వస్తూ శరీరం తాకుతుంది. గదిలో బెడ్‌లైటు వెలుగుతుంది. నాకౌగిలిలో తలగడ నలిగిపోయి వుంది. కలన్నమాట. బాధగా నిట్టూరుస్తూ లేచాను. తలగడా సర్ది పెట్టాను. కూజాలోని మంచినీళ్ళు గ్లాసులోకి వంపుకొని గడగడా త్రాగాను. హాయిగా చల్లగావుంది. ఆరు బయటకువచ్చి సిగరెట్టు పెదవులకరిపించి అగ్గిపుల్ల గీసాను. చల్లగాలికి అది మెల్లగా ఆరిపోయింది. యింకొకటి గీసి ప్రక్కకు తిరిగి ముట్టించాను. గాఢంగా పొగ పీల్చి రింగులుగా విడుస్తూ చంద్రునివంక చూసాను. పకపక నవ్వుతున్నాడు నన్ను చూసి. సిగ్గుపడ్డాను. కలని మళ్ళీ వూహిస్తూ ఎంత సుందరస్వప్నలోకం అనుకున్నా. టైము చూడగా నాల్గుగంటలయింది. తెలవారుజామున వచ్చేకలలు నిజమవుతాయంటారు. నిజమే కబోలు. ఇది నిజమవుతుందా? కవి అయిన తనకీ, కృచ్ఛన్ ఎదురవుగానే నవ్వు వచ్చింది.

అయిపోయిన సిగరెట్టు పారవేస్తూ లోనికి వచ్చి టేబులుముందు కూర్చున్నాను. కలంతీసి తెల్లనికాగితాలపై రాయబోయి, లైటు వెయ్యలేదన్న విషయం జ్ఞప్తికి వచ్చి నా ఊహాలోకానికి చిరునవ్వు నవ్వుకుంటూ లైటు వేసి! 'స్వప్నలోకం' అని హెడ్డింగులో నా కథ రాయటం ప్రారంభించాను అంతే!

